# జాతకం

# పెళ్లెప్పుడవుతుంది?

నేను కంప్యూటర్ అప్లికేషన్స్‌లో మాస్టర్ డిగ్రీ చేశాను. ఇప్పటికీ నాకు సరైన ఉద్యోగం లభించలేదు. నేను జీవితంలో ఎప్పుడు స్థిర పడతాను. నా పుట్టినతేదీ: 13-11-1974. సమయం: ఉదయం 10-15 ని॥. జన్మస్థలం: అనకాపల్లి. దయచేసి నా భవిష్యత్తులో ఎలావుంటుందో తెలియజేయగలరు.

– జి.శ్రీధర్, అనకాపల్లి

2017 దాకా ఏలినాటి శని ప్రభావం తీవ్రంగా ఉంది. అన్నీ ఆటంకాలే. 2017 ఫిబ్రవరి నుండి 2018 అసలైన సమయం. ఈ సంవత్సరం మార్చి తరువాత స్థానచలనం, కొత్త ఉద్యోగం వచ్చినా... మీరు ఆశించిన జీవితం మొదలయ్యేది 2017 తరువాతే. ఈ క్రింది పరిహారాలు పాటించండి.

- ఉత్తరం, పశ్చిమ ముఖ ద్వారాలు మీకు పనికిరావు (మీ ఇంటిద్వారం ఉత్తర ద్వారం అనిపిస్తోంది).
- కుడిచేతి ఉంగరం వేలికి కెంపు ధరించండి.
- ప్రతి బుధ, శనివారాల్లో దేవాలయాన్ని సందర్శించండి.
- శని, బుధ, గురు, రాహు జపం అవసరం.

★★★

మేడమ్! నేను ఏ పని చేద్దామనుకున్నా అన్నీ ఆటంకాలే ఎదురవుతున్నాయి. అసలు ఎందులోనూ కలిసిరాదు. ఎప్పుడూ ఏదో ఒక బాధ, కష్టాలు. నేను డిగ్రీవరకు చదివాను. నాకు ఉద్యోగం ఎప్పుడు వస్తుందో, ఏ రంగురాళ్ళు ధరించాలో చెప్పగలరు. నా భవిష్యత్తు ఎప్పటినుండి బాగుంటుందో చెప్పగలరు. నా పుట్టినతేదీ: 28-08-1990. సమయం: ఉదయం 2-45 ని॥. జన్మస్థలం: గుంటూరు.

– షేక్ సమీర్, గుంటూరు

ఈ క్రింది పరిహారాలు పాటించండి. సమస్యల నుండి కొంత ఉపశమనం లభిస్తుంది.

- ఎడమచేతి మధ్యవేలికి డైమండ్ (11 సెంట్లు) ధరించండి.
- ప్రతి గురువారం మసీదుకి వెళ్ళాలి.
- మీ ఇంటికి ఈశాన్య ముఖ ద్వారం ఉంటే గనుక మారండి.
- రాత్రి 9 నుండి 10 గంటల మధ్య ప్రతినిత్యం దైవప్రార్థన చేయండి.
- పై పరిహారాలు పాటించినట్లయితే తప్పనిసరిగా ఉద్యోగం లభిస్తుంది.

★★★

పద్మజారాణి గారికి నమస్కారాలతో... గత 6-7 సంవత్సరాలుగా జీవితం అగమ్యగోచరంగా ఉంది. ఏమి చేసినా కలిసిరావడం లేదు. ఈ అనిశ్చితి ఎప్పుడు తొలగిపోతుంది. నేను ఉన్నత చదువులు చదివాను. అయినా చదువుకి తగిన ఉద్యోగం లేదు. జీవితం పై విరక్తి కలుగుతోంది. దయచేసి నా రాశి, నక్షత్రం తెలుపుతూ సరైన పరిష్కారం చూపండి. పుట్టినతేదీ: 30-07-1977. సమయం: రాత్రి 11 నుండి 12 మధ్య అని తెలుసు (అయితే నిమిషాలతో ఖచ్చితంగా తెలియదు). జన్మస్థలం: వరంగల్. నా స్కూల్ సర్టిఫికెట్‌లో మాత్రం 02-10-1976 అని ఉంది.

– ఎస్.కరుణాకర్, వరంగల్

మీ రాశి మకర రాశి, నక్షత్రం శ్రవణం, మూడవ పాదం. నడిచే దశ – గురు / బుధ దశ. 2006 నుండి కొంత చికాకులున్నాయి. 2013 నుండి బాగుంటుంది. ఈ క్రింది పరిహారాలు తప్పకుండా పాటించండి.

- నీలం ఉంగరం ఉంటే తీసెయ్యండి.
- పశ్చిమ గృహద్వారం మీకు పనికిరాదు.
- కుడిచేతి ఉంగరం వేలికి కెంపు, పుష్యరాగం కలిపి ధరించండి.
- ప్రతి శనివారం దేవాలయాన్ని సందర్శించండి.
- వీలైతే ఈశాన్యం, తూర్పు ద్వారాలున్న ఇంట్లో ఉంటే మంచిది (అది అద్దె ఇల్లు అయినా సరే).

★★★

పేరు: నాగజ్యోతి, పుట్టినతేదీ: 28-09-1978, సమయం: ఉదయం 03.01 ని॥, జన్మస్థలం: జంద్రాపేట్ (చీరాల దగ్గర). ఆమె వివాహం ఎందుకు ఆలస్యమవుతుందో తెలియజేయగలరు. దానికి సంబంధించిన పరిహారాలు కూడా తెలుపగలరని మనవి.

– ప్రభాకర్ పల్లపోతు (ఈమెయిల్ ద్వారా)

బాధకదశ, ఏలినాటి శని ప్రభావం వలన వివాహం ఆలస్యమైంది. ఇప్పుడు అష్టమ శని, బాధక దశ 2017 వరకు ఉన్నది. ఫిబ్రవరి 2013 లోకా చాలా చక్కని సంబంధం వచ్చే అవకాశం ఉన్నది. ఈ క్రింది పరిహారాలు పాటింపజేయండి.

- డైమండ్ గాని, పచ్చ గాని ఉంటే వెంటనే తీసెయ్యండి.
- శని, శుక్ర, గురు జపం మళ్లీ మళ్లీ చేయంచండి.
- దక్షిణాగ్నేయం పనికిరాదు.
- కుడిచేతి ఉంగరం వేలికి పగడం (2 కేరెట్ల పైన) ధరించండి.
- పైన చెప్పిన పరిహారాలు అమ్మాయితో పాటింపజేయండి. తేడా మీకే తెలుస్తుంది.

★★★

నా పేరు అనిల్ కుమార్ రెడ్డి, మాది రాజంపేట (కడప జిల్లా). 2009లో బీటెక్ (ఐటీ) పూర్తిచేశాను. ఇప్పటికీ ఉద్యోగాన్వేషణలోనే ఉన్నాను. కానీ, సరైన ఉద్యోగం దొరకడం లేదు. నాకు ఉద్యోగం ఎప్పుడు లభిస్తుంది. జీవితంలో ఎప్పుడు స్థిరపడతాను. అలాగే నా భవిష్యత్తు, వైవాహిక జీవితం ఎలా ఉండబోతుంది కూడా తెలియజేయండి. పుట్టినతేదీ: 16-08-1987. సమయం: 01-40 ని॥. జన్మస్థలం: రాజంపేట (కడపజిల్లా)

– అనిల్ కుమార్ రెడ్డి (ఈమెయిల్ ద్వారా)

2012-13 మధ్యకాలంలో మీరు ఆశించినవి జరిగే సూచనలున్నాయి. ఈ క్రింది పరిహారాలు పాటిస్తే మంచిది.

- కుడిచేతి చిటికెన వేలికి పచ్చ (ఎమరాల్డ్), కుడిచేతి మధ్యవేలికి కాకి నీలం (ఒక కేరెట్ పైన) ధరించండి.
- ప్రతి శనివారం దేవాలయ సందర్శన (19 వారాలు నవగ్రహ పూజ చేయండి)
- మీకు పడమర ముఖం లేని ఇల్లు మంచిది.
- శని, కుజ గ్రహాలకి జపాలు చేయడం అత్యంత అవసరం.



డా. ఈదుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

**పేరు** : ..............................

**పుట్టిన తేదీ** : ..............................

**పుట్టిన సమయం** : ......................

**పుట్టిన వూరు (మండలం)** : ..............

**ప్రశ్న** : ..............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం'
'సూర్య' ఆదివారం
సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5,
జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,
ఫ్యాక్స్: 040 2360 0024
sunday@suryaa.com